శ్రీ రామ చంద్ర శతకము

13367

శ్రీరామచంద్రశతకము.

కృతికర్త:

సరసకవితాష్టావధాన చాతురీనిధాన

శేకూర్యుపనామక

వేంకటకృష్ణయాభిధాన ప్రణీతము.

శకూరి లక్ష్మీనా గారి.

ద్రవ్యసహాయముచే నచ్చొత్తింప

బెజవాడ:

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల (లిమిటెడ్) యందు

క. కోదండరామయ్యచే ముద్రింపబడియె.

1923.

కాపీరైటు]

[వెల రు. 0-2-0.

శ్రీరామచంద్రశతకము.

కృతికర్త:

సరసకవితాష్టావధాన చాతుర్యనిధాన

శేకూర్యుపనామక

వేంకటకృష్ణయాజి

ప్రణీతము

శేకూరి లక్ష్మీనారాయణగారి ద్రవ్యసహాయముచే

అచ్చొత్తింపబడియె.

బెజవాడ:

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల (లిమిటెడ్) యందు

క. కోదండరామయ్యచే ముద్రింపబడియె.

1923.

కాపీరైటు] [వెల రు. 0-2-0.

శ్రీ జానకీరామచంద్రగురుపరబ్రహ్మణే నమః.

పీఠిక.

ఆర్యులారా!

శా॥ దానంబుల్ జపముల్ తపంబులు మహాదానంబులున్ ధర్మముల్
మానంబుల్ బహుకర్మసంతతులు నీర్మాలిన్యహృత్పద్మసం[ల్
ధ్యానప్రోజ్జ్వల దివ్యరూప మను వందన్ జూడగా సర్వమౌ
నీనిశ్చంచలభక్తికిన్ సమమె తండ్రీ! రామచంద్రప్రభూ॥77

దీనికిం దార్కాణముగా,

క॥ చిక్కఁడు వ్రతముల గ్రతువుల
జిక్కఁడు దానముల శౌచశీల తపములన్
జిక్కఁడు యుక్తిని భక్తిని
జిక్కనగ్రియ నచ్యుతుండు సిద్ధము సుండీ॥

అను ప్రహ్లాదభక్తాగ్రేసరచక్రవర్తి వాక్యానుసారము భగవానునిం గలియుటకు భక్తి ముఖ్యసాధనము. భక్తికి స్తుతి ప్రధానాంగము. (కలౌస్మరణాన్ముక్తిః)స్తుతికిబద్యాత్మక మత్యం తోపయోగకరముగాన అష్టోత్తరశతమత్తేభశార్దూలవృత్తము లతో శ్రీరామచంద్రశతకము రచించి అవధానశిరోమణి. కాశీ కృష్ణాచార్యులవారిచే పరిష్కృతముచేయించిన పరంధాముడగు శ్రీరామచంద్రపరబ్రహ్మమూర్తికి సమర్పించితి. ఇందలిదోష ము లెరింగించిన వానిని సరియొనర్చి ద్వితీయముద్రణం బొనర్పగలనని పాఠకులం బ్రార్థించుచున్నాడ.

విధేయుడు,

శే॥ వేంకటకృష్ణయాభిధేయుడు.

శ్రీరామచంద్ర శతకము.

శా॥ శ్రీవత్సం బెదజెంగలింప సుఖియై సీతామహాదేవి సు
శ్రీవిస్ఫూర్జితవామభాగమున భాసిల్లంగ సౌమిత్రితో
రావే నాకలుషంబులం గెడపి సంరక్షింపవే ప్రోవవే
నీవే నాగతి వేరునేనెరుగ తండ్రీ! రామచంద్రప్రభూ॥ 1

మ॥ రవితేజ గు నాయుసూనుడును హేహారస్థుండు సౌమిత్రికూ
ర్మివిరాజిల్లగ వెంటనంటి కడుసంప్రీతాత్ములై రాగ నా
యవివేకంబుల రూపుమాపుటకు నెయ్యంబొప్ప వేంచేయవే
రవివంశోత్తమ! పాలితాఖిలనరేంద్రా! రామచంద్రప్రభూ॥2

మ॥ జవమున్ సత్వము ధైర్యముత్సుకతయున్ శౌర్యంబుశోభిల్ల
బవమానాత్మజుడేకృపాబలముతో పాథోధిలంఘించిదై[ముల్
త్యవినాశంబొనరించె తత్కృపయె నాయందింత రానిమ్ముగన్
రవివంశోత్తమ! రాక్షసాంతకరవీరా! రామచంద్రప్రభూ॥3

మ॥ మునునాగేంద్రము పాహిపాహియనిమిమ్మున్వేడికొన్నంతనే
ఘనచక్రాయుధరాజమున్బరపి వీకన్ దున్మ వేగ్రాహమున్
నిను మాంపాహిరమేశ! పాహియని నే నిత్యంబు ప్రార్థింపగా
జనునే జాగొనరింప బ్రోవ జగదీశా! రామచంద్రప్రభూ॥ 4

మ॥ మునియాగంబవలీలబ్రోచితవి యంభోజాక్షి యాగౌతమాం
గనశాపంబొకపాదరేణువున జక్కంజేసి కాపాడితం

చనిమమ్మాటికి నమ్మి గొల్చితి గదయ్యా భక్తసంరక్షకా!
ననుకాపాడగ శంక యేమిటి కనంతా! రామచంద్రప్రభూ॥ 5

మ॥ సతమేకాయము శాశ్వతంబె సిరియుం జర్చింప సౌభాగ్యముల్
హితసర్గంబులు సుస్థిరంబులగునే హేయంబుగా కిట్టులు
స్నతి జేకూర్చుసతీసుఖంబు ఫలశూన్యంబౌన పుత్రేచ్ఛ స
ద్గతిగూర్చన్ గతినీవె భక్తులకు సీతారామచంద్రప్రభూ॥ 6

మ॥ మరిశంబుల్ పచరించి సాధుజనులం దుఃఖంపగా జేసి సుం
దరులం గాంచి విమోహమంది బుధసంతానంబు గర్హింప భీ
కరకృత్యంబులు జేసె వీడసి యుపేక్షావృత్తి మీరూన నా
తరమా యొక్క భవాబ్ధిదాట రఘునాథా! రామచంద్రప్రభూ॥ 7

మ॥ పగవారంచును కొందరింజెరుపగా బల్మారు యత్నించితిన్
జగతిన్ మిత్రులసంతసంబుకొరకై సాగించితిన్ గార్హ్యముల్
వెగ భేదం బవలీల నీదుకృప సందీపించె సుజ్ఞాన మో
నిగమాంతప్రతిపాద్య! శ్రీవగదెతండ్రీ! రామచంద్రప్రభూ॥ 8

మ॥ దరియేవంకను గానరాదు సుఖమా తర్కింప శూన్యంబుగా
బరగున్ కీర్తియటన్న మిథ్య విబుధవ్రాతంబు గర్హింతురీ న
శ్వర మానందవిహీన మార్తికరమా జర్చింపగా నిట్టిసం
సరణాబ్ధిన్ దరియింపజేయుము రమేశా! రామచంద్రప్రభూ॥

మ॥ కలిగెన్ బుట్టుక మానుషంబగుచు సాంకర్యంబుగా కిమ్మహి
న్వాలసెన్ విప్రకులోద్భవత్ప్రతిభసాధ్వీజన్మమైయుండకు
జ్జ్వలపుంస్త్వంబునుగల్గెనబ్బె కవితాసామ్రాజ్యభాగ్యంబుగా
వలె నాకింక భవత్పదాబ్జరతి దేవా! రామచంద్రప్రభూ॥ 1

మ॥ సుతులున్ జూడరు భార్యయు న్వెనుక రాసుల్ వెంట రాబోవదు
ర్గతులై వారికి కూర్చు నారము విసంభ్రాంతాత్ములై మానవుల్
గతి నూహింపరు వారికేతులిట లెక్కల్ సేయ నాకేల న
మ్మితి మమ్మాటికి నాకు నీ వెగతి సుమ్మీ రామచంద్రప్రభూ.11

మ. బలకాండంబొక చేతబూని బలమై భాసిల్లు మేల్ చాపమా
వలిచేతం బిగబట్టి క్రూరదనుజవ్రాతంబు భీతిల్లి ది
క్కులకుం బర్వులుబెట్టజేయు కదనక్షోణిం విజృంభించు ప్రో
జ్జ్వలరూపంబొక సారిచూపుము రమేశా రామచంద్రప్రభూ 12

మ॥ పదపంకేజములన్ హృదబ్జమున నిల్పంజాలు విజ్ఞానసం
పద జేకూర్చి మహాఘముల్ తొలగిపోవంజేసి సంసారఘో
ర దవాగ్నిన్ బడి కుందుచుండి శలభప్రాయుండనై మ్రగ్గకుం
డ దయాసాగర! నన్ను బ్రోవ బరువౌనా? రామచంద్రప్రభూ॥

మ॥ వెతలం జెందిన వేళలందు రుజలన్ బీడించు కాలంబునన్
సుతులున్ భార్యయు తన్నుదిట్టుతరి గాసుల్ చేతిలో లేక దు
స్థితిలో నుండెడి వేళ మూఢమతి లో జింతించులాగెన్న నే
డ తిరంబౌ మతితోడ వేడెదను తండ్రీ రామచంద్రప్రభూ 14

మ॥ భ్రమచే భాగ్యము బుత్రులంచు మదిలో రంజింతురే కాని ని
క్కముగా బాపము బుణ్యముం దమవెనుకన్ ముందు రాగల్గు ఘ
ట్టములంచున్ దలపోయజాలర దిమూఢత్వంబు మీ పాదప
ద్మములన్ నమ్మినవారికీ తోడు సుకర్దా రామచంద్రప్రభూ॥15

మ॥ పరిపాలించిరి మేకచక్రముగ భూభాగంబు సమ్యగ్దయా
పరులై యర్థులకీప్సితార్థములు సంభావించి చేకూర్చి పో

యిరి రాజేంద్రులు పెక్కుమంది సతమేదీ చర్చసేయుంగ న
స్థిరమౌకాయము సర్వమస్థిర మెయ్యా శ్రీరామ॥16

మ॥ లలనారత్నములన్న భ్రాంతి తనువెల్లం జర్చసేయుంగ ప్రే
వులుమాంసంబును రక్తమస్థులునుగావో గర్భగోళంబులో
మలమూత్రంబులయున్కి నీవెరుగవో మాద్యంబడింతేల కాం
తలపై భ్రాంతియు దేల ధీయనగరాదా నాకు సద్బుద్ధిని
ట్టిలమిన్ జెప్పగరాదవాదగు నెతండ్రీ రామచంద్రప్రభూ 17

మ॥ దనుజాధీశ్వరుడైన రావణుని యంతఃకృత్యముల్ జెప్పినా
పనులన్ దీర్చు విభీషణుండనుచు లోభావించి కాపాడినం
తనెపేరేమిఘటించె దాన లవమైనన్నీకు కాజాలకుం
డిన నన్నుంగరుణింప గీర్తిగదతండ్రీ రామచంద్రప్రభూ॥ 18

మ॥ జనకక్ష్మాపతిపుత్రికన్ వెదకగీశవాత్రిత మంపించినా
పనిదీర్పంగలవాడు వీడనుచు లో భావించి పద్మాప్తనం
దనునింబ్రోచితి వద్దికీర్తియె యనాధవాత్రిత సంరక్షకా
నన బ్రోవందగు పేరుసిల్పగ నంతా రామచంద్రప్రభూ॥ 19

మ॥ కలలోనైనను బొంకజూడనిఘనుల్ గర్వోన్నతింజెంది వే
దలబాధంపని భాగ్యవంతులు నిరాతంకంబుగా నన్యకాం
తలవీక్షింపని సద్వ్రతాధికులు జెందన్ గల్గులోకంబు పెం
పలరన్నాకు లభింపజేయుగదవయ్యా రామచంద్రప్రభూ॥ 20

మ॥ బలకాండం బొకచేతబూని బలమై భాసిల్లుమేల్ చాపమూ
వలిచేతంబిగబట్టి సాగర విజృంభస్ఫూర్తి మిరెక్కదు

ర్బలుచందంబుననన్నుజూచెనని రౌద్రస్ఫూర్తినుంకించుప్రో
జ్జ్వలరూపంబొకసారిజూపుమురమేశా రామచంద్రప్రభూ 21

మ॥ వలలోఁజిక్కిన లేళ్లచందమునసంభ్రాంతాత్ములై మానవుల్
దళుకుంబెళ్కు మిటారికన్నుగవయందంబాత్మ నూహించి ని
ష్ఫలసంసారసుఖంబుగోరెదరసీ చాల్చాలునామార్గ మ
గ్గలి వాంఛింతు భవత్పదాబ్జరతి తండ్రీ రామచంద్రప్రభూ22

మ॥ తనకాంతంజెఱగొన్నవాని యనుజుఁ దాక్షిణ్యమేపార బ్రో
చిన దివ్యత్కరుణాంతరంగుడు దయాసింధుండు నిక్కంపుభ
క్తుని గాపాడుటయందు లేశమును సంకోచింపబోడంచు దో
చెను రామాయణకావ్యముంజదువగా శ్రీరామ॥23

మ॥ కరిబాలించినమాట ద్రౌపదికి కోకల్ గూర్చువాక్యంబు భీ
కర శాపంబెడబాపి గౌతమసతిం గాపాడితీవంచు నీ
కు రహింగల్గినకీర్తి మిథ్యలని నాకుం దోచు గాకున్న ని
త్తరి జాగేటికి నన్నుబ్రోచుటకు సీతారామచంద్రప్రభూ24

మ॥ ధరణిన్ విష్ణుసహస్రనామములతో దర్కింప దుల్యంబగు
న్వరబింబానన రామనామమని శర్వాణీసతీభర్త శాం
కరికిన్ దెల్పిన వాక్యముల్ జదివి మీకల్యాణనామంబు సు
స్థిరచిత్తంబున నే జపించెదనొగిన్ శ్రీరామచంద్రప్రభూ॥ 25

మ॥ చనియెన్ దండ్రిసహోదరుల్ జనిరి యాశాపాశసంబంధబం
ధనికాయంబతి తీవ్రమై పెనిచె గానం స్వేచ్ఛపోనాడి పం
కనిమగ్నంబగు సామజంబుగతి విజ్ఞానంబు గోల్పోయి నే
దినముల్ ద్రోసితినిన్ను జేరదరి యేదీ రామచంద్రప్రభూ॥26

మ॥ తనయుల్ సద్గతిగల్గజేతురను వార్తల్ కల్లలౌ మున్ను నం
దనులన్ నూర్వురఁగాంచి కౌరవమహీనాథుండుయేసద్గతుల్
గనియెంబుత్రులచేత మీచరణసత్కంజాతముల్ నమ్మకం
టెనుమార్గంబికలేదెరింగితిస తండ్రీరామచంద్రప్రభూ॥ 27

మ॥ క్షమపుత్రుండను నీతివాక్యమును హ్రుత్స్యంస్థంబుగాజేసి ని
ర్మమకారంబున బుత్రులన్ సతిని గర్మప్రాప్తయోగానుసం
గములంచున్ నిరసించుయోగులునుభక్తవ్రాతముల్ నిల్చును
త్తమలోకంబున నన్నునిల్పవలె సీతారామచంద్రప్రభూ॥ 28

మ॥ ననునారాయణయంచునంత్యదశలోనన్ నమ్మికీర్తించు నా
తనికిన్ముక్తినొసంగువాడనను గీతావాక్యమున్ గంటినా
కనువైతోచునొ లేక భారమగునో యావేళ; నే నిప్పుడే
నినుకీర్తించెద ముక్తినిచ్చుటకు తండ్రీ రామచంద్రప్రభూ॥29

మ॥ అనుమానంబొకయింతలేకకలుషవ్యాపారముల్ పెక్కుజే
సినదుర్నీతుడ దుష్టవర్తనుడ భస్మీభూత విజ్ఞానుడన్
వనితాసక్త మనోవికారుడను దంభాచారుడన్ నిన్ను న
మ్మినవాడన్ గడతేర్పశంకవిడిరమ్మా రామచంద్రప్రభూ॥30

మ॥ నిలువంజాలదు దేహమెల్లపుడు సందిగ్ధార్థమింతేని లో
కుల కింపుం బొడసూపజాలదు విరాగుల్ సానుసద్వర్తనో
జ్జ్వలవిజ్ఞానులుగూడ మోహపరులై వర్తింతురిప్పట్ల ని
శ్చలవిజ్ఞానము నాకు నిమ్ము రమేశా రామచంద్రప్రభూ॥

మ॥కుజనుండన్ గలుషాత్ముడన్ జడుడ నాకున్ముక్తి యెట్లబ్బునం
చు జుగుప్సాపరతం గృశింప గలనో జూపట్టి మీపాదపం

కజముల్ గన్నులనద్దుకొమ్మని యానెం గాకాసురుండందుచే
భజనామోదుడనైతిబ్రోవుమిక దేవా రామచంద్రప్రభూ॥ 32

మ॥ చనువారిం గనులారజూచెదరు సత్సాంగత్య సంపత్తిజెం
దినవారింపుగ బల్కువాక్యముల నెంతేబ్రీతినాలింతు రీ
తను వెల్లప్పుడశాశ్వతంబనుచు జిత్తంబందు జింతింప రీ
జనులంమూర్ఖుల నెట్టుబ్రోచెదొ రమేశా రామచంద్రప్రభూ॥

మ॥ ధనమార్జించితి దుష్టవృత్తమున జింతాలేశముఁ లేక న
మ్మినవారిన్గడు మోసగించితిని స్వామిద్రోహముం జేసితి
న్వినుమీనాటికి నిన్ను నమ్మితిని రావే నన్ను రక్షింపవే
చనునే జాగొనరింపనీకిక రమేశా రామచంద్రప్రభూ॥ 34

మ॥ మునిలోకేశునికౌశికాత్మజుని సమ్మోదప్రభూతాత్ముజే
యు నిశాటవ్రజము న్వధింతునని ప్రత్యాలీఢపాదుండవై
ఘనకాండంబొక చేతబట్టి పెరచే కాండాసనంబూనియుం
డినరూపంబొక సారిజూపవలె తండ్రీ రామచంద్రప్రభూ॥ 35

మ॥ ఒకచో భార్యవిపత్పరంపరలకెయ్యోయంచు గుందంగనొం
డొకచో బుత్రుసుశోక బాష్పతతులయ్యోయంచు దార్పంగనా
కొకదిక్కున్న దెయంచు మూఢమతిలో నూహించుటల్ జూచినే
నకలంకస్థితి నిన్ను వేడెదగదయ్యా రామచంద్రప్రభూ॥ 36

మ॥ తలపై మేటికిరీటముంచి తులసీదామంబు వక్షంబుపై
విలసిల్లన్ భరతాదిసోదరులు సంప్రీతాత్ములై చెంత భా
సిల రక్షఃపతి వానరేశ్వరుడు జేజేయంచు నిల్వంగ న
ర్మిలిజూపట్టెడు రూపుచూపగదె తండ్రీ రామచంద్రప్రభూ॥

మ॥ ననునమ్మందగు జానకీజనని యింద్రిద్వేషి యందుంచినన్
గనిరాగల్గిన వానరోత్తములు మీకార్యంబుసాధింప ని
ల్చిన వారంచు కపీంద్రుడాదరముతోజెప్పంగ శోభిల్లుచుం
డిననీరూపముజూపుమొక్కపరి తండ్రీరామచంద్రప్రభూ॥38

మ॥ కనులంగాటుకదిద్ది పాదముల లాక్షారాగమున్ గూర్చి బు
గ్గనచేచుక్కగ కజ్జలంబిడి లసత్కల్యాణ కాలంబునం
దనువొప్పారగజేసినట్టి భవదీయాకారముంజూపి పం
డినకోర్కెల్ గలవానిజేయగదెతండ్రీరామచంద్రప్రభూ॥39

మ॥ చనుదేకోర్కెలు గల్గునట్టి జనులన్ సామంతభూపాలురన్
ఘనకుంభీంద్రములంబిపీలికలవేడ్కం బెండ్లికిన్ జేర్చులా
గున వైకుంఠములోనజేర్చితిది మీకుంజెల్లె యేవేల్పులి
ప్పనిగావింప సమర్థులైరెమును దేవా రామచంద్రప్రభూ॥40

మ॥ మురిపెంబెంతయుమూటగట్టుగతియంభోజాక్షికౌసల్యముం
దరపాదద్వయనూపురంబులఝణత్కారంబుదీపింపసొం
దరరత్నంబులతోడనాడికొను నుద్యద్బాల్యరూపంబునా
దరశావంబున జూపగోరెదననంతా రామచంద్రప్రభూ॥ 41

మ॥ అరవిందంబులకంటె సుందరములైయానందకందంబులై
దురితధ్వంసములై సురేంద్రముఖసంస్తుత్యైకపాత్రంబులై
వరయోగీంద్రహృదంతరస్థితములై భాసిల్లుచున్నించుమీ
చరణంబుల్ మదినమ్మికొంటిజగదీశా రామచంద్రప్రభూ॥42

మ॥ తరుణాబ్జారుణలోచనద్వయమునన్ దాక్షిణ్యభావంబు భా
సురమైపొల్పెసలారభక్తతతికిన్ జూపట్టి చేకట్టు సుం

దరదివ్యాకృతి పాపసంతతులుడింపఁ జూపి బ్రోవంగ మీ
చరణాంభోజములందలంచెద రమేశా రామచంద్రప్రభూ॥

మ॥ తలుకుంగన్నుల సత్కృపారసముజిందం మందహాసంబు వె
న్నెలకాంతిన్ నిరసింపమేనితళుకుల్ నీలాబ్దభాస్వచ్ఛవిన్
గలయంగన్నుల కుత్సవాస్పదముగాఁగన్ బొల్చురూపంబు న
ర్మిలివాంఛించెదఁజూపు మొక్కపరితండ్రీ రామచంద్రప్రభూ॥

మ॥ అనఘా నీదుప్రసన్నదృష్టిగలుగన్ హర్షంబునాబోంట్ల కం
దను లేకున్న విపత్పరంపరలె బొందున్ దేవదేవేశ పా
వనమూర్తీ పెరవేల్పులిట్టి ఫలముల్ భక్తాళికింగూర్పలే
రనిమీపాదములన్ భజింతురఘువర్యా రామచంద్రప్రభూ॥

మ॥ పరమాశ్చర్యము నీదుబాల్యదశఁజెప్పన్ నాకు శక్యంబె భీ
కర రాత్రించరమర్మదాంధ బలభంగా విక్రమోద్వేలబం
ధురకీర్తీయని సన్నుతింతునెద నిన్నున్ శౌర్యవారాశి శం
కరచాపప్రవిభిన్నదివ్యవిజయాంకా రామచంద్రప్రభూ॥ 46

మ॥ పదముల్ తోఁటిలనూపురార్భటుల ఘుర్వస్ఫూర్తిజెన్నొంద
తోయదసుశ్యామల దేహకాంతి దెసలన్ వ్యాపించి వెల్గింప స
మ్మదముంజెందుచు తండ్రిసన్నిధికిదమ్ముల్ ముందువోవుండనీ
వెదురై పర్విడురూపుజూపగదవే యీ రామచంద్రప్రభూ 47

మ॥ ఇనవంశోత్తమ యోరమేశ వరదా యిందీవరశ్యామ దు
ర్జనసంహారక సత్కృపాజలనిధే సారంగసంరక్షకా
దనుజధ్వంసన సత్ప్రతాపయుత సీతానాథ లోకేశ్వరా
యనికీర్తించెడినన్ను బ్రోవదగునయ్యా రామచంద్రప్రభూ 48

మ॥ నినుగీర్తింపక నీకథల్ వినక నిన్నేమాత్రము బ్రార్థింపకే
నినుబూజింపక నిన్ను నెమ్మనములో నిక్కంబుగా నమ్మకే
దినముల్ ద్రోసితి పాపముల్ సలిపితిన్ దేవేశ వేయేలనీ
డెను మాహాత్మ్యంబిక నిన్ను నమ్మితిని తండ్రీ రామచంద్రప్రభూ॥

మ॥ చనువుల్ జూడననంతముల్ మరియు శాస్త్రప్రక్రియల్ మెం
డదు సందేహము సద్గురూత్తముల జాడల్ మర్మసందిగ్ధముల్ [దుపీ
దుదిముక్తింగన మార్గమేది బుధబంధూ నీదుదాస్యంబు ద
క్క దయాసాగర గానలోలభవభంగా రామచంద్రప్రభూ॥ 50

మ॥ ఘనదర్పశత్రులరూపుమాపితిని నాకంటెన్ మహోత్కృష్టు
జను డెవ్వండని సంతసించెదను యిచ్ఛావృత్తిమాయింపుచున్ [శ్రా
ఘనశత్రువ్రజమార్గ రద్భుతబలుల్ గారింపుచుండంగవా
రిని నిర్జింపగలేని దేమిగతి తండ్రీ రామచంద్రప్రభూ॥ 51

మ॥ ధనమూహింపగ దొడ్డబంధనము డెందంబందు భావించినన్
దనకాంతామణి యంతకంటె ఘనబంధంబెన్నగా నందనుం
డనుమానింపగరాని బంధనము వెయ్యేలన్ నీ మూడుబం
ధనముల్ ద్రెంచి భజింతు నిన్ను రఘునాధ రామచంద్రప్రభూ॥

శా॥ నీవేతండ్రివి తాతవీవె మది నిన్నే నమ్మియున్నాడ నా
కీవే సద్గతి వీవె బాంధవుడ వీవే దిక్కు వేయేల నో
దేవా దీనశరణ్యా భక్తవరదా దీనార్తివిచ్ఛేదకా
నీవే తప్పయితేః పరంబెరుగ తండ్రీ రామచంద్రప్రభూ॥ 53

మ॥ వివరింపందగుఘోరసాయకము మాద్వింగూర్చియున్నాడ భా
ర్గవరామా తడవేల నియ్యది యమోఘంబెందు వేయించిరా

ఘువు శాంతింపగ జేతువో యను తరి నన్నట్టుమీరూపు పే
రవరాగ్రేసర చూపుమయ్య రవివర్యా రామచంద్రప్రభూ॥

శా॥ ఓసర్వేశ సురేశవంద్య వినవో యుత్కంఠదీపింపనీ
దాసుండార్తుడు పాపభీతుడు నిరాధారుండు నిన్నేస్మరన్
గాసున్నీసము గోరబోడితడు భక్తవ్రాతసంరక్షకా
మీసాన్నిధ్యముగోరినన్ బలుకవేమీ రామచంద్రప్రభూ॥

మ॥ ఇలపైనుంచిన దర్భపాన్పుకడ వహ్నిప్రాయమైపొల్చు యా
మ్యులకట్టన్ దగనిల్పి పాన్పుపయి పొంపున్ బెంపుదీపింప ని
శ్చలచిత్తంబున బవ్వళించి జలధిన్ సన్మార్గముం గోరు ప్రో
జ్జ్వలరూపంబును జూపవేవయను దేవా రామచంద్రప్రభూ॥ 56

మ॥ తలకన్ గార్యముగాదు వానరులకీన్ దర్పించి శైలంబులు
జ్వలశక్తిన్ గొని తెచ్చియుండు తుటిలో వారాశిబంధించునీ
నలుడంచున్ కపికోటికిన్ దెలుపు పూర్ణప్రజ్ఞ సర్వజ్ఞవాం
ఛితదన్ తద్ఘనరూపమిప్పుడుగనన్ శ్రీరామచంద్రప్రభూ॥57

మ॥ నినుపూజించెద నే సతంబు మదినిన్నే నిల్పికీర్తించెదన్
ఘనపాపంబుల రూపుమాపగ మహత్కల్యాణ నిర్వాణమి
చ్చి ననుంబ్రోవగ దేవదేవ మదినే జింతింప వేరొండునా
కెనునా కైహికమెల్లతుచ్ఛమనితండ్రీరామచంద్రప్రభూ॥ 58

మ॥ కలవాంఛల్ దిగజారె స్వప్నసమమైకన్పట్టె నీ సృష్టి పు
త్రులుమిత్రుల్ ఋణబంధబంధములుగాదో చెన్నమహాచిత్రమె
వ్వలనన్ బ్రీతిమెపుట్టదేమిసలుపన్ ప్రాల్మాలగాజాలన
ర్మిలికీర్తించెదనన్ను బ్రోవనిను తండ్రీ రామచంద్రప్రభూ॥ 59

మ॥ జలధిం గొల్లడగాధరించెమునుకీశవ్రాతముల్ నీదుప్రో
జ్జ్వలకారుణ్యకటాక్షవీక్షణమహాభాగ్యంబుచే నేడు ని
ర్మలభక్తిన్నిమ్ముగాల్చి సంసరణ పారావారతీరంబుతో
ట్రిలకం జేరిసుఖంపవాంఛిలెదతండ్రీరామచంద్రప్రభూ॥60

మ॥ ఖలులౌ దైత్యులుదూషణాదులు మహోగ్రోన్నతుల్ దుర్మ
బలశౌర్యోన్నతులేచిచుట్టుకొనినం బాణాసనంబూనిప్రో[త్తుల్
జ్జ్వలకాండంబుల శత్రులం దునుము శశ్వద్వీరరూపంబున
ర్మిలి వాంఛించెదజూపు మొక్కపరితండ్రీ రామచంద్రప్రభూ॥

మ॥ జలరాశిం మునుకందుకంబులగతిం శైలంబులం దేల్చు నీ
యలఘుప్రాభవశక్తిచే జడునిదైన్యాయత్తుమూఢాత్మునీ
ఖలు సంసారమహోగ్రసాగరనిమగ్నప్రాణభీతాత్మచం
చలచిత్తుం దయచేసిబ్రోవుమురమేశా రామచంద్రప్రభూ॥

శా॥ నాకుం శక్తి సమగ్రమేసలువు సన్నాహంబునంగాదె యీ
లోకంబందు సుఖంతునంచు మదినాలోచింతునేగాని యిం
డూకంబేక్రియ రాతిలోబ్రతుకుచుండం దానికాహారమే
డీకూర్పంగలదాతయుం చరయుదండ్రీ రామచంద్రప్రభూ॥

మ॥ ధనగర్వంబున గ్రిందుమీదరయకే దర్పించి పాపాత్మకుల్
తనుసాధింపదలంపజంకుటకు కద్దాకారణంబింత చిం
తను పాపాత్ములదుంచి ధర్మమునుసంస్థాపింప నో చండశా
సన నీవుండగ జంకదేల జగదీశా రామ॥ 64

మ॥ ఒకసూర్యుండుసమస్తజీవులకుతా నొక్కొక్కడై తోచుపో
లికగా దేభువిప్రాణికోటులకొగిం లీలావిలాసంబుచే

బ్రికటింపంబలు వేల్పులై యుడరు తో్రివల్ సర్వలోకప్రభూ
యకలంకాత్మక నిష్కళంక రఘువర్యా రామా॥ 65

మ॥ కరదీపప్రభ చెంగటన్ శలభ సంఘంబట్లు రిక్కల్ గ్రహా
ర్కరముల్ మీ విమలోజ్జ్వలత్ప్రతిభ చెంత తేజముల్ వీడియుం
దురటన్నన్ భవదీయరూపమెటు నేర్తుం జూడ నిర్లైస నాం
తరదృష్టిన్ గననీవె చేయవలె సీతారామ॥ 66

మ॥ ఇలలో నేనుగు నెక్కి కుక్కలకు దానిం తేనియుం జంకన
ట్టుల జంకంబని లేదు పాపతతు లాటోపించినన్ బ్రొగ్ర్బవో
జ్జ్వల సంపత్తికతంబునన్ దమపదద్వంద్వైక చింతారతి
న్వెలయంజాలిన మానవోత్తముడు తండ్రీ రామ॥ 67

మ॥ ధరణింబుట్టితి నెక్కుసార్లు భువిమీదం జన్మలింకెన్నియో
జరుగంగల్మమముల్ ఘటించితిని వాత్సల్యంబు దీపింప సం
సరణాబ్ధిన్ దరిజేర్పుమింక జగదీశా కాసిచోముందు మీ
చరణాంభోజములందు భక్తి నిడు మీశా రామ॥ 68

మ॥ ఇలనే సత్యసమర్థుడన్ ఖలుడ నాహీనత్వమే సిగ్గుసం
ధిల జేసెన్ దొలిజన్మ దుష్కృతముచే దేవేశ సద్భక్తిను
జ్జ్వలదివ్యోదన మాత్మ గోరునవు దేసంప్రాప్తమున్ జేయుమా
వలనే మీకు నివేదనంబిడుదు దేవా రామ॥ 69

మ॥ ధనమున్నంతనె రక్షణవ్యయములం దారిద్ర్యముం గల్గునం
తనె దైన్యంబున జిక్కి సుగ్రిక్కవలె గానన్ వాని వాంఛింపజా
లను నిశ్చంచలవృత్తిశోడ తమలీలల్ బాడు సద్భక్తి నా
కను పొందన్ దయసేయ వేడెదగదయ్యా రామ॥ 70

మ॥ చిరకాలంబటు జాగుసేయకదగవే శీఘ్రింబ రక్షింపవే
పరమాత్మాయని తీవరింపను మహాభాగ్యంబు నాకీనిరం
తరసేవార్థము వడ్డితోగలయు చందంబెంచుచున్నాడనో
కరుణాబ్ధీ! తరిజూచి బ్రోవుమకలంకా! రామ॥ 71 [ల్

మ॥ ఫలముల్ పుష్పచయంబులుం సలిలముల్ బాగాపరాధీనము
దలపన్ వానిగడింపనెప్పుడు పరంధామా మదాయత్తమా
విలసద్భక్తిరసాభిసేచనముగావింతుం హృదబ్జాతము
జ్వలభక్తిం దగపూజసేయుదును దేవా! రామ॥ 72

మ॥ తనుగొన్నంబఱలెక్కుడౌను నరసంఘం బంతకుండక్కువౌ
నని చెప్పందగు నాత్మధర్మమది జేయంగల్గె విజ్ఞానమె
ల్లను వమ్మొనర్చనజేసె మానవుడు ఉల్లంఘించెమీయాన గా
న నరుండంనను నెట్లుబ్రోచెదొయనంతా! రామ॥ 73 [ల్

శా॥ పాముల్ కప్పలమ్రింగమక్షికలకుం వాంఛించుమండూకము
స్వామీ! మావిధమట్టులున్న దహాహా! పాపంబులత్యుగ్రమై
మామేనుల్ కబళింప మే మొరులజంపం బూనుటల్; జ్ఞానమి
మ్మా మమ్ముం దరిజేర్ప శీఘ్రమరుదెమ్మా రామ॥ 74

మ॥ తలపింపం గలవీ వనేకమును తథ్యంబేక మానంచు శో
భిలజేయంగల వీవభిన్నమును సర్వేశా! భిన్నమాభంగి యో
గులుయాథార్థ్యమెరుంగలేరనగ భోగుల్ రాగులాగాంచువా
రలుమీమాయను దేవదేవ! రఘువీరా! రామ॥ 75

మ॥ ననుపోషింతువు తండ్రియట్ల పరమానందంబుగం బ్రీతితో
ననుకాపాడుదు వీవు రక్షకుగతిం నాతప్పు లేప్రొద్దుది

ద్ది నితాంతోజ్జ్వలదేశికోత్తమునిభాతిఁ జ్ఞానముం గూర్తువె
న్నిననీకుఁ బరివేల్పు నాకెవరు తండ్రీ! రామ॥ 76 [ల్

శా॥ తానంబుల్ జపముల్ తపంబులు మహాదానంబులున్ ధర్మము
మౌనంబుల్ బహుకర్మసంతతులు నిర్మాలిన్యహృత్పద్మసం
ధాన ప్రోజ్జ్వలదివ్యరూప మనువొందంజూడగానర్హమౌ
నీనిశ్చంచలభక్తికిన్ సమమె తండ్రీ! రామ॥ 77

మ॥ విలసత్ గ్రీష్మమునందు పాంథజనుడుర్విన్ దాపమున్వీడ ని
ర్మలనీరంబుల ద్రావగోరుగతి ఘోరంబైన సంసార మ
వ్వల జేరన్ మదిగోరుచూనవుడు నభ్యర్థించు నీపాద మ
ర్మిలి సేవింపగ నొందు వాంఛితుడనె తండ్రీ! రామ॥ 78 [రా!

మ॥ వినుమో దేవదయామయా! రఘుపతే! విశ్వాత్మ! సర్వేశ్వ
వినుమో వల్లభ! నన్ను భక్తుడని లోవిశ్వాసముంగూర్పు మె
వ్వనిచేతం భయమొందనే బిదప సర్వంబీవె యాటర్గియుం
డిన నాకన్యులికేరు గల్గుదురు తండ్రీ! రామ॥ 79

మ॥ కరముల్ మీపదపద్మపూజలకు హృత్కంజంబు మీసేవకున్
జరణంబుల్ నిరతంబు మీదయి నయార్చారూపముల్ గాంచగా
నరుగన్ గన్నులు మిమ్ముజూడ రఘువర్యా! నిర్మితంబయ్యె నీ
పరి నాపుట్టువు సార్థకంబుగద దేవా! రామ॥ 80

మ॥ కలుగున్ దామరలీహ్రదంబునను వేడ్కల్ గూర్చు నాకంచు
గలలో తెన్నక బాలుడందు దిగి మున్గంగాంచు సౌఖ్యంబు నే[లో
నిల సంసారమహార్ణవంబునను తండ్రీ! మున్గి కన్నాడ వ
త్సలతన్ బారము జేర్పరావె జగదీశా! రామ॥ 81

మ॥ జలధిం బోయెడి నాహ్రదంతరమునం సంఘానుసంఘంబుగా
నెలమిం జేరుచు గూడియుంచు మరి యెందే బోవుచుం బొల్చు పాం
థులరీతిం నిజకర్మబద్ధమయి జంతువ్రాతముల్ జేరి యు
వ్వల నెందేజనుటల్ గణించిమది విశ్వారాధ్య నీసేవ న
ర్మిలిగావింతు తరింప జేయఁగదె తండ్రీ! రామ॥ 82

మ॥ ఖలసంసారమసారమంచు బుధలోకంబెల్ల గర్హింప మూ
ర్ఖులు రంజించెద రేమి చోద్యమిది కోర్కుల్ దీవలై సాగ పు
ర్వ్యాలరీతిం దమపూర్వదోషములు ముప్పుల్ దెప్పనం గూర్ప నె
ల్లలమిం సౌఖ్యముగల్గు జీవులకు తండ్రీ! రామ॥ 83

మ॥ సమతం జెన్నలరారు దేవుడవు నిస్సందేహ మెన్నండు జె
ప్పము మాకాపదలం ఘటింతువని మత్ప్రారబ్ధదోషంబులే
మము వేలార్చు నెరింగినాడ దయతో మాపాపముల్ బాపవే
మము కాపాడవె దీనబంధు! రిపుభీమా! రామ॥ 84

మ॥ తెలియంజాలక చేసినట్టి యఘముల్ దేవేశ! లెక్కింపగా
గలనా? తప్పులటంచు జేసినవియే గల్గుం విసంఖ్యాకమై
కలగెం జిత్తము కిల్బిషాత్మకు నెటుల్ గాపాడ యోజింతువో
జలజాతేక్షణ! సాధురక్షణ! రమేశా! రామ॥ 85

మ॥ క్షమియింపం దగనట్టి పాతకముల న్గావించి కావి చి యు
త్తమమార్గంబున గాలువెట్టితిని చింతల్ చెంతకుం రావు నా
దుమదిం నమ్మితి దండ్రిగా గురువుగా తోరంపువిజ్ఞాతగా
మిము ముమ్మాటికి నిక్కమింతెయఁగు నుమ్మా! రామ॥ 86

మ॥ నినువీక్షింపగ నాత్మగోరెకొని నే నిద్రించుచోబ్రీతిమై
నను వారాప్పారగ దర్శనంబొసగుద య్యానంద మేమందునా
కనఘాపాపముకద్దె జన్మగలదే యంభోధరశ్యామ నే
నిను మాంపాహియటంచు వేడ్కొనెద తండ్రీ రామ॥ 87

మ॥ జననంబన్నను సంతసించుతుఁ మరియుఁ జావన్న శోకింతుఁగ
జననంబుఁ మరణంబు దేహమునకో చర్చింపగా దేహికో
యని చర్చించితి భ్రాంతిబాసితిని కాయంబెందు సాపాయమే
యని గుర్తించితి నిన్ భజించితి నృపగ్రా రామ॥ 88

శా॥ పాపాత్ముండను దుష్టచిత్తుడ మహాపాపుండనౌనన్ను ని
ష్పాపుఁ జేసి తరింపజేయ కరుణాపారీణ నిస్తారినై
నీపాదాబ్జములంభజించితిని తండ్రీ దిక్కులేనట్టి పెం
బాపిఁ బావను జేసి బ్రోవవలె దేవా రామ॥ 89

మ॥ కరుణఁ మానవజన్మమిచ్చితివి పల్కఁరాని పాపంబులీ
సరణిఁ జేయగ జూచుచుంటి విటపై సంకల్పమేమౌనో దు
స్తరమౌపుట్టుకయిద్ది యిప్పుడె మహాదాక్షిణ్యముఁజూపి నీ
దరికిం జేర్చుమటంచు గోరెద ముకుందా రామ॥ 90

మ॥ కనిభక్షించిరుచింగ్రహించుజనముల్ గాంతారమధ్యంబునం
దున లేకుంకుటజేసి చూతఫలముల్ దుమ్మైనచందంబుగా
దె నరుండై జనియించి మూఢమతియై తీవ్రాఘముల్ జేసిని
న్గనకుండన్ నశియించుటెన్నగ నవంతా రామ॥ 91

మ॥ రవియుంజంద్రుడు సాగరంబు భువిత్రీవంబైన మీయానకున్
జవదాటంభయమొందుచుండగ మదిన్ జంకింతయున్నాసిమా

నవులోకుల్ మ్మడి పాపముల్ నలువురెన్న జోద్యమౌనన్ను నీ
యవిలంఘ్యంబగు యాజ్ఞలో నిలుపుమయ్యా రామ॥ 92

మ॥ తలతున్ సౌఖ్యములం స్వతంత్రతతను డెందంబందు కష్టంబులో
దలతున్ దైవకృతంబటంచు మఱియున్ దర్శింపనీరెంటిలో
విలసత్ జ్ఞానముగూర్చు కష్టతతులే విశ్వాత్మ రానిమ్ము పా
పలతల్ ద్రెంపుము ముక్తిగూర్చుమి దేవా రామ॥ 93

మ॥ తనకంఠంబున వ్రేలుచుండు సరముల్ దా నెల్లచో మోహవ
ర్తనుడై ద్రిమ్మరి కాంచనట్టుల నెహ్యాత్మ స్వాంతంబునందుండు దే
వుని నిన్నుం గనజాలనైతి దయతో భూతాత్మ భూతేశపా
వనమూర్తీ తొలగించు విస్మృతిని దేవా రామ॥ 94

మ॥ తనబంధువ్రజముల్ సుతుల్ సతియు మిత్ర భ్రాతృసందోహము
ధనధాన్యంబులు [illegible]
గనుగొంటిం గద నశ్వరంబనుచు నింకన్ వానిపై భ్రాంతి మా
నెను నీదాస్యమె నమ్మి చేసెదను తండ్రీ రామ॥ 95

మ॥ గెలిపింపంగల నీవె ధర్మమును రక్షింపంగ సద్భక్తవ
ర్యుల చెంతం బొడసూపి దీవెనెను ధూర్తుల్ ముప్పుగావి పబి
డ్డల పోల్కిన్ మము బ్రోతువీవెకొని యూడన్ జాల నీ ప్రేమన
ర్మిలి భక్తిన్ బొసగించు మీవె దయ తండ్రీ రామ॥ 96

మ॥ అనఘా కంటికి రెప్పవోలె కదు నెయ్యంబొప్ప కాపాడి దు
ర్జనసాంగత్యను దుష్టవర్తనను దుస్సంకల్పభావంబు మా
న్పి నిరాయాసంబుగ నీపదాబ్జరతి దండ్రి నాకు సేకూర్చి వ
య్యనబ్రోవన్మదిగోరుచుంటి రఘువర్యా రామ॥ 97

మ॥ తనపీటంగల కౌరవాధముకు బెద్దల్ గాగ మున్నే మొనే
సినపాపంబుల కింక ఘోరముగ శిక్షింపంగ మార్తాండనం
దను డేవో సృజియింప నెంచెనని దెందంబున భీతిల్లి పా
వనమూర్తీ తమపాద్పు జేరితిని బ్రోవంగ రామా॥ 98

మ॥ జగమెల్లం గనుమాయమ కెల్లపుడు వాత్సల్యంబుతో బ్రోవనీ
కగుగా కెవ్వరికింక నట్టిపని సాధ్యంబౌను లోకేశ బ్రో
వగదే దీనుడనం దొకండ ఖలుడం బాపాబ్ధిలో నున్నిటే
వగ జాలంగ కరమూతగా నొసగు దేవా రామా॥ 99

మ॥ పరమాశ్చర్యము నాదుపుట్టుకకు తర్కంబిందు లేదంచుని
ద్దురలో గాంచిన కష్టనష్టములు దోడ్తో దెల్పి చేకూరసం
స్ఫురియింపంబడునట్లు నాకు దెలిసెం జూపట్టె విజ్ఞానమీ
పరిధాత్రిం ననుపుట్టజేయుటకును దేవా రామా॥ 100

మ॥ దనుజుల్ భీతిల కోతులార్వ ధనువుద్యద్భంగి శోభిల్ల బా
ణనికాయంబుల్ గడుతీవ్రమై కఠినమై నాటంగ నిర్విణ్ణుడై
దనుజాధీశుడు ఏ కదిక్కు పరువం దర్పించు నీరౌద్రమూ
ర్తిని జూడన్మది వాంఛ జేసెదను తండ్రీ రామా॥ 101

శా॥ చాలం జాలు నొకింకు రెండు ఫలముల్ సంతృప్తి గావించె వెం
కేలా మెచ్చితి కోర్కె లిచ్చితిక బొమ్మాయంచు సత్ప్రీతి నా
లీలం బ్రోచితి వల్లనాడు శబరిం లేదిప్పుడా జాలి నా
పాలన్ జాలము సేతు వేమిటికి దేవా రామా॥ 102

మ॥ కుసుమల్లాడగ వామహస్తమున జల్ కోదండ మొప్పారభీ
కరమౌ చూడ్కి నభంబు దిక్కు యుచు నంగాండంబు చేబూని యు

ర్వారమారీచ సుబాహులం గెడపసంరంభించు మీరూపుసో
దరయుక్తంబుగనాకుజూపవె యనంతారామ॥ 103

మ। పెనురాతిన్ సతిజేసెపాదరజ మాద్యంఘోరపాపాగ్నికిం
ధనమైమూర్ఖుడెనాదుకాయము భవత్కారుణ్య దివ్యామృతం
బనఘా చిప్పిలజేసి పాపశమనవ్యాపారముల్ సల్పి చే
తనుగాలింపగ వేగరాగదె యనంతారామ॥ 104

మ॥ కడుసత్వంబున వానరుల్ గిరులు వేగందెచ్చి వారాశియం
దిడి మున్ వారధిగట్టుచో నుడుతదానే మోసహాయ్యంబుజొ
ప్పడ జేయన్ దయజూపి బ్రోచితట యాపన్నార్తిసంహార!నా
యెడమీ రాదయజూపఁగోరెదనుస్వామీ రామ॥ 105

మ॥ ఘనచాపంబున బాణముల్ దొడిగిలక్ష్యంబాసురేంద్రాత్మజ
న్మునివక్షస్థలమందమర్చిలతలున్ మూలంబుతో బ్రాకియుం
డిన భూజంబొకమాటుగానిలిచి కుంఠీభూత దేహుండవై
హననప్రక్రియ నొంచు నిన్ దలతునయ్యా రామ॥ 106

మ॥ ననుడాయంజనుదెమ్ము శంకవిడుమీ నాయందెవిశ్వాసివై
ననురక్షింపుమటంచు వేడితివి చింతన్ జేర్చికొంటి న్విభీ
షణ! నాతమ్ములలో నొకండ వికవత్సా! యంచు చేపట్టు వి
న్ననయంబే నతియింతు బ్రోవగదవయ్యా రామ॥ 107

మ॥ చెలులున్ వానరులు బంధు లాత్మజులు దాసీదాసవర్గంబుత
మ్ములురక్షోగణము ల్ గపీంద్రులుమహామోదంబునంగొల్వప్రో
జ్జ్వలసింహాసనమందునుండి ధరణీచక్రంబు పాలించుట
ర్మిలిసంస్తుత్యము జేతు బ్రోవగ దెతండ్రీ! రామ॥ 108

మ॥ వర శైకాగారకులోద్భవుండ బుధసేవాసక్తచిత్తుండ భా
స్కరపూజానిరతుండ సాధుబుధసత్సాంగత్యసాలబ్ధభా
స్వరవిజ్ఞాన విచక్షణుఁ డను కవిత్వావధానమేధాధురం
ధరుడన్ వేంకటకృష్ణయాఖ్యుడభవత్కారుణ్యమర్థించియుం
టి రమానాయక! చెంతజేర్చగదె తండ్రీ! రామ॥ 109

ఇది

సరసకవితాష్టావధానచాతురీనిధాన

వేంకట కృష్ణప్రధాన ప్రణీతంబగు

శ్రీ. రామచంద్రశతకము

సమాప్తము.